




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఫిబ్రవరి 17 ,2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## మెత్తబడ్డ ఇరాన్



అమెరికాతో అణు ఒప్పందానికి గ్రీన్‌సిగ్నల్!

స్విట్జర్లాండ్‌లో వెళ్లిన ఇరాన్ విదేశాంగ మంత్రి



మిగతా 2లో

## 2014 నుంచి దేశంలో స్వర్ణయుగం నడుస్తోంది

**ఢిల్లీ పోలీసులు 79వ వ్యవస్థాపక దినోత్సవం**

**ముఖ్య అతిథిగా హాజరైన అమిత్ షా**

2014 నుంచి 2026 వరకు దేశ అంతర్గత భద్రతకు స్వర్ణయుగంగా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఢిల్లీ పోలీసులు 79వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

## ఢిల్లీలో ఏవియేషన్ సంస్థను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- ఢిల్లీలో చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్‌ను ప్రారంభించిన నారా లోకేశ్
- తన అట్లాంటా పర్యటనలో ఈ సంస్థ ఏర్పాటు ఆలోచన వచ్చినట్లు వెల్లడి
- దేశ విమానయాన రంగానికి నైపుణ్యవంతులను అందించడమే లక్ష్యం
- యువ పైలట్ క్యాడెట్లతో ముచ్చటించిన మంత్రి లోకేశ్



## ఘనంగా ప్రారంభమైన ఇండియా ఏఐ ఎక్స్‌పో!

**ప్రారంభించిన ప్రధాని మోదీ**

**పారిశ్రామిక, ఏఐ ప్రముఖుల రాక**

**ఏఐ ప్రభావంపై విస్తృత చర్చలు**

**సమస్యల పరిష్కారాలపై దృష్టి**

**ఐదు రోజుల పాటు ఎక్స్‌పో**

**పాల్గొననున్న దేశాధినేతలు**

న్యూఢిల్లీ: ఎప్పుడెప్పుడా అని అంతా ఆసక్తిగా ఎదురు చూసిన ప్రపంచ స్థాయి కృత్రిమ మేధ సదస్సు 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఢిల్లీలోని భారత మండపంలో సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ సదస్సును లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పలు కంపెనీలు, స్టార్టప్‌లు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన కలియదిరిగారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులతో మాటలు కలిపారు. వారి పరిశోధనలు తదితరాలను గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి 20వ తేదీ దాకా జరిగే ఈ ఐదు రోజుల సదస్సులో 600కు పైగా భారీ స్థాయి స్టార్టప్‌లు పాలుపంచుకోనున్నాయి. వాటితో పాటు 13 దేశాలకు చెందిన ఏఐ పెవీలియన్లు తమ ప్రత్యేకతను చాటేందుకు సిద్ధమయ్యాయి.

2లో

# "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?

**అంటూ చంద్రబాబును ఆత్మీయంగా పలకరించిన బిల్ గేట్స్**



- అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంపై చర్చించామని వివరణ
- అమరావతి సచివాలయంలో నా విజన్‌ను ఆయనకు వివరించానన్న చంద్రబాబు
- ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తామని ఉద్ఘాటన
- అమరావతి పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు ఆత్మీయ స్వాగతం
- ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించి టెక్నాలజీ వినియోగంపై గేట్స్ ప్రశంసలు
- స్వర్ణాంధ్ర విజన్ 2047పై ప్రజెంటేషన్.. కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చ

1997 నాటి తమ స్నేహాన్ని, హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ ఏర్పాటును గుర్తు చేసుకున్న వైనం

"హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?" అంటూ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆత్మీయంగా పలకరించారు. ఇద్దరు పాత మిత్రుల కలయికతో అమరావతి సచివాలయంలో సోమవారం సందడి వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యంపై చర్చించేందుకు రాష్ట్ర పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన స్వాగతం పలికారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ స్నేహపూర్వకంగా ముందుకు వచ్చి ఆయన్ను పలకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయం చేరుకున్న బిల్ గేట్స్‌కు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్‌లతో పాటు కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘనంగా స్వాగతం పలికారు. సచివాలయానికి చేరుకున్న అనంతరం చంద్రబాబు తన మంత్రివర్గ సహచరులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం

- మిగతా 2వ పేజీలో



2లో

ప్రజల నమ్మకమే గెలిచింది..

## మధిరను మోడల్ సిటీగా మారుస్తాం..

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం
- 9095 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఆధిపత్యం
- ఖమ్మం జిల్లాలో ఏకపక్ష గెలుపు
- మధిరను మోడల్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యం : భట్టి



## అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు

- సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీడ్రా నిర్వహించిన కేసు




# లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ నయా రికార్డ్..!

- ఫిబ్రవరి 17 నుంచి హైదరాబాద్‌లో ఘన ప్రారంభం
- TechBio Unleashed థీమ్‌తో గ్లోబల్ చర్చలు
- అంతర్జాతీయ నిపుణుల సమక్షంలో కీలక సెషన్లు
- గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్ లక్ష్యం



2లో

## ఉత్కంఠగా కరీంనగర్ మేయర్ ఎన్నిక..

మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఈ రోజు మేయర్, ఛైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా పార్టీలకు స్పష్టమైన మెజార్టీ వచ్చిన చోట ఎన్నిక సాఫీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. హంగ్ ఏర్పడిన చోట మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను దక్కించుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. చిత్రవిచిత్రమైన పొత్తులు కుదుర్చుకుంటున్నాయి. ఏడు కార్పొరేషన్‌లలో కరీంనగర్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ 66 స్థానాలకు గాను బీజేపీ 30, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, మజ్లిస్ 3, ఇతరులు 10 మంది కార్పొరేటర్లుగా గెలిచారు. కార్పొరేషన్‌లో ఎక్స్అఫీషియోతో కలిపి సభ్యుల సంఖ్య 69కి చేరగా, మేయర్ పదవికి 35 మంది మద్దతు అవసరం. ఎన్నికల అనంతరం బీజేపీలో కొందరు కార్పొరేటర్లు చేరడంతో, బీజేపీ బలం 34 వరకు చేరుకుంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎక్స్ అఫీషియో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది. అయితే 14 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ కూడా మజ్లిస్, స్వతంత్రులు, బీఆర్ఎస్ పార్టీతో కలిసి మేయర్ పదవిని దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. అయితే, బీఆర్ఎస్ మద్దతు తీసుకోకూడదని పార్టీ రాష్ట్రస్థాయి నేతల నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇలాంటి తరుణంలో బీఆర్ఎస్ కూడా కీలక ప్రకటన చేసింది. మేయర్ ఎన్నికల్లో తాము తటస్థంగా ఉంటామని ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 9 మంది తటస్థంగా ఉంటే, ఓటింగ్‌లో పాల్గొనే సభ్యుల సంఖ్య 59కి తగ్గి, మేజిక్ ఫిగర్ 30గా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా, బండి సంజయ్ కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో పార్టీకి చెందిన కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. మేయర్ ఎన్నిక సమయంలో ఎలా వ్యవహరించాలో ఆయన సూచనలు చేశారు. సమావేశం అనంతరం కార్పొరేటర్లతో కలిపి ఆయన కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకోనున్నారు.

## అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు పోలీస్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్లపై గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును 18వ తేదీకి రిజర్వ్ చేసింది.

ఈ కేసు 2023 సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన లక్కీ డ్రా వ్యవహారానికి సంబంధించినది. అంబటి రాంబాబు తరపున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తీవ్ర నేరాలు, జీవితఖైదు శిక్షలు పడే కేసుల్లోనే బెయిల్ నిరాకరించాలని ఈ సందర్భంగా పొన్నవోలు అన్నారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో రిమాండ్ అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో రెండేళ్లలోపు శిక్ష విధించే సెక్షన్లు మాత్రమే ఉన్నాయి కాబట్టి కస్టడీ అవసరం లేదని... బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు.

## ప్రజల నమ్మకమే గెలిచింది..

## మధిరను మోడల్ సిటీగా మారుస్తాం..

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇందుకోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన , ఉద్యోగాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 'డెవలప్మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. "నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్" (రాజకీయాలు పక్కనపెట్టి కేవలం అభివృద్ధి) అనే నినాదంతో ముందుకు సాగుతామని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## 2014 నుంచి దేశంలో స్వర్ణయుగం నడుస్తోంది

ఈ కార్యక్రమానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "2014కి ముందు 3-4 దశాబ్దాలుగా మూడు సమస్యలు మన అంతర్గత భద్రతకు తీవ్రమైన సవాలుగా నిలిచాయి. కాశ్మీర్ ప్రాంతం, మొత్తం ఈశాన్య ప్రాంతం. పదకొండు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు. అయితే ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్, ఈశాన్య, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో హింసను 80 శాతం తగ్గించడంలో మేము విజయం సాధించామని మీకు తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను. 2026 మార్చి 31 నాటికి మొత్తం దేశాన్ని మావోయిస్టు హింస నుంచి విముక్తి చేయడంలో విజయం సాధిస్తామని నేను దేశ ప్రజలకు భరోసా ఇవ్వాలనుకుంటున్నాను.." అని అమిత్ అన్నారు. ఈ సందర్భంగా పోలీసులు కవాతును నిర్వహించారు. ఢిల్లీ పోలీసుల అత్యుత్తమ మార్చింగ్ బృందం, ఝాన్సీ బృందం, డాగ్ స్క్వాడ్, బ్యాండ్ బృందం,

# కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి --సంస్థ అధినేత కపిల్ అగర్వాల్**






హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నేడు అమావాస్య సందర్భంగా వనస్థలిపురం, పల్లవి గార్డెన్ సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తేనున్నారు. ఈ అవకాశాన్ని పేద, మధ్య తరగతి, నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ అధినేత కపిల్ అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధలు, వృద్ధులు, నిరాశ్రయులకు, సేవ చేయడమే మా లక్ష్యంగా 11 సంవత్సరాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆశ్రమాలలో నిత్య అన్నదానం, దేవాలయాల్లో వారాంతర లో ప్రసాద వితరణ కార్యక్రమాలు, ఉచిత వైద్య చికిత్సలు, వస్తువుల పంపిణీ వటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభాగ్యులకు అనాధ పిల్లలకు, వృద్ధులకు అప్పన్న హస్తంగా మా సంస్థ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్ అగర్వాల్ మా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమం పేద, మధ్యతరగతి, ఆకలితో అలిమటించే ప్రతి ఒక్కరికి ఆహారాన్ని అందిస్తామని తెలిపారు

# క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట



ఎల్ బీ నగర్, వార్త మిర్రర్ ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని కసిష్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ప్రేమ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లింగోజిగూడ పాస్టర్స్ ప్రెసిడెంట్ బ్రదర్ ఆనంద్ మేడి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ అల్లం ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వ ఇంచార్జ్ ఎస్ ఎల్ ఓ సి, లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్రబోయిన శ్రీనివాసరావు , మైనార్టీ లీడర్ కాజా మొయినుద్దీన్ , యునైటెడ్ జాక్ ప్రెసిడెంట్ బెజవాడ రవికుమార్ , నల్లిమిల్లి మోజస్ క్రిస్టియన్ లీడర్, యూత్ లీడర్ బాలసుందర్రావు పాల్గొన్నారు. పాస్టర్లు ఏవి ప్రసాద్ సి సి ఓ సి ప్రెసిడెంట్ ఏసు పాదం జనరల్ సెక్రెటరీ మాలిక్ రావు చిగామణి వైద్య విల్సన్ జాన్ విక్టర్ రక్షణరావు జాన్ రమేష్ సిస్టర్ దైవ కృప మరియు ఎల్బీనగర్ కాన్స్టెన్సీ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ దేవానంద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ యొక్క ప్రేమ విందు ప్రాధాన్యతను వివరించారు అనంతరము ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని చేయబడుతున్న కార్యక్రమాలను క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉపాధి అవకాశాలు జరుగుతున్నాయని ఆర్థిక సహాయం యువత విద్యా విషయంలో సంఘాలకు సమాధుల తోట విషయంలో నిరుద్యోగ యువతకు వాహనాలు ఏర్పరచడం విషయంలో ప్రభుత్వం ముందుకు వస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజిక సౌభత్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమము అధ్యక్షత వహించిన ఆనంద్ మేడి అందరికీ ప్రేమ ఉంది ఏర్పాటు చేసి కార్యక్రమానికి విచ్చేసిన అశేష క్రైస్తవ విశ్వాసులు ఆనందోత్సవాల మధ్య ముగించారు.

## ఘనంగా ప్రారంభమైన ఇండియా ఏఐ ఎక్స్‌పో!

గ్లోబల్ సౌత్‌లో తొలిసారిగా జరుగుతున్న ఈ సదస్సులో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లులా డసిల్వాతో పాటు 20 మందికి పైగా దేశాధినేతలు, 60కి పైగా దేశాల నుంచి మంత్రులు పాల్గొంటున్నారు. అంతేగాక గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌తో పాటు పలు ఏఐ దిగ్గజ కంపెనీలకు చెందిన 40 మందికి పైగా సీఈఓలు కూడా హాజరై ఈ రంగంలో విస్తరణకు అమలు చేయదలచిన ప్రణాళికలు తదితరాలను ఆహూతులతో పంచుకోనున్నారు. 19వ తేదీన సదస్సును ఉద్దేశించి మోదీ ప్రసంగించనున్నారు. అదే తేదీన మాక్రాన్ కూడా సదస్సులో పాల్గొంటున్నారు. భారత్‌కే గాక ప్రపంచమంతటికీ పలు రంగాలకు సంబంధించిన కీలక సవాళ్లకు ఈ సదస్సు సమర్థమైన పరిష్కారాలు చూపగలదని ప్రధాని విశ్వాసం వెలిబుచ్చారు. ఇన్నొవేటర్లు, పరిశోధకులు, టెక్ ఔత్సాహికుల నడుమ గడపడం ఎనలేని ఆనందాన్ని ఇచ్చినట్టు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "ఇండియా ఏఐ ఎక్స్‌పోను ప్రారంభించా. ఇంతటి కీలకమైన సదస్సుకు భారత్ ఆతిథ్యమిస్తుండటం హర్షణీయం"అన్నారు. 'గ్లోబల్ ఏఐ గవర్నెన్స్'కు ఈ సదస్సు స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందజేస్తుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. అంతకుముందు వేదిక వద్ద జియో ఏఐ ఎకో సిస్టమ్స్ స్టాల్‌ను ప్రధాని ఆసక్తిగా పరిశీలించారు. ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోకు కేంద్రం భారీస్థాయిలో ఏర్పాట్లు చేసింది. భారత్ మండపంలో 10 వేదికల్లో 70 వేల చదరపు మీటర్లకు పైగా విస్తరించిన ప్రాంతంలో స్టాళ్లు, స్టార్టప్‌లు, ఏఐ వేదికలు కనువిందు చేస్తున్నాయి. సోమవారం ఉదయానికే భారీ సంఖ్యలో తరలివచ్చిన పలు ప్రఖ్యాత ఏఐ సంస్థల సీఈఓలు, పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు తదితరులతో వేదికతో పాటు పరిసరాల్లోని హాల్లన్నీ నిండిపోయాయి. వారంతా బృందాలుగా ఏర్పడి పలు రంగాల్లో ఏఐ ప్రభావం, దాని మంచిచెడులను గురించి చర్చోపచర్చల్లో మునిగితేలారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు ప్రపంచ స్థాయి దిగ్గజ ఏఐ సంస్థలు, స్టార్టప్లు, విద్యా సంస్థలు, పరిశోధన సంస్థలు, పలు దేశాలకు చెందిన ప్రఖ్యాత ప్రభుత్వ రంగ సంస్థలు ఒకే వేదికపైకి వచ్చి పరస్పరం అనుభవాలు, అభిప్రాయాలను పంచుకోనున్నాయి. ఏఐ దెబ్బకు పలు రంగాల్లో భారీగా కొనసాగుతున్న కొలువుల కోత మొదలుకుని బాలల భద్రత దాకా భిన్నమైన అంశాలు, సమస్యలపై చర్చలు, పరిష్కార మార్గాల అన్వేషణకు సదస్సు వేదిక కానుంది. 13కు పైగా దేశాలు ఇప్పటికే మండపంలో ప్రత్యేక పెవీలియన్లు ఏర్పాటు చేశాయి.

## మెత్తబడ్డ ఇరాన్

అమెరికా-ఇరాన్ మధ్య ఓ రేంజ్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై అమెరికా దాడి చేయొచ్చని వార్తలు వచ్చాయి. అణు ఒప్పందం చేసుకోకపోతే దాడులు జరుగుతాయని ట్రంప్ పదే పదే వార్నింగ్‌లు ఇస్తూ వచ్చారు. అయితే తొలుత ఇరాన్ మొండికేసింది. ఇప్పుడు ఏమైందో.. ఏమో తెలియదు గానీ మెత్తబడినట్లుగా తెలుస్తోంది. అమెరికాతో అణు చర్చలకు సిద్ధమని ఇరాన్ సంకేతం ఇచ్చింది. దీంతో ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చి స్విట్జర్లాండ్‌లోని జెనీవాకు వెళ్లారు. మంత్రితో పాటు ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం వెళ్లింది. అణు ఒప్పందంపై అమెరికాతో కీలక చర్చలు జరగనున్నాయి. ఇప్పటికే తొలి దశ చర్చలు ఒమన్‌లోని మస్కట్‌లో గతవారం జరిగాయి. గత డిసెంబర్ 28 నుంచి ఇరాన్‌లో ఉద్రిక్తతలు జరుగుతున్నాయి. ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు జరిగాయి. దీంతో 30 వేల మంది నిరసనకారులు చనిపోయారు. ఈ నేపథ్యంలో హత్యలు ఆగకపోతే దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఇక తాజాగా అణు ఒప్పందం చేసుకోకపోతే కచ్చితంగా చేస్తామని బెదిరించారు.

## శబరిమల వివాదంపై విస్తృత ధర్మాసనం

న్యూఢిల్లీ: శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశానికి సంబంధించిన వివాదంపై 9 మంది న్యాయమూర్తులతో కూడిన విస్తృత రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరపనుంది. శబరిమల ఆలయంలో అన్ని వయసుల మహిళలకూ ప్రవేశం కలిగిస్తూ ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 2018లో తీర్పు వెలువరించడం తెలిసిందే. దాన్ని సవాలు చేస్తూ దాఖలైన 67 పిటిషన్లపై విస్తృత ధర్మాసనం తుది విచారణ జరపనుంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీ ధర్మాసనం సోమవారం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తుది విచారణకు ఏప్రిల్ 7 నుంచి 22 దాకా రెండు వారాల సమయం కేటాయిస్తున్నట్టు వెల్లడించింది. 2018 నాటి తీర్పును వ్యతిరేకించే పక్షాల వాదనలను ఏప్రిల్ 7 నుంచి 9 వరకు ధర్మాసనం ఆలకించనుంది. ఆ తీర్పును సమర్థించే పక్షాలు ఏప్రిల్ 14 నుంచి 16 దాకా వాదనలు వినిపిస్తాయి. ఏప్రిల్ 22 నాటికి విచారణను ధర్మాసనం పూర్తి చేయనుంది. మహిళల మతపరమైన స్వేచ్ఛ, ప్రార్థన స్థలాల్లో వారిపై వివక్షకు సంబంధించి ఇప్పటికే దాఖలైన పలు ఇతర పిటిషన్లను కూడా శబరిమల పిటిషన్లతో పాటే విచారిస్తుంది. మసీదులు, దర్గాల్లోకి మహిళల ప్రవేశంపై నిషేధం, పార్శీయేతర పురుషులను పెళ్లాడే పార్శీ మహిళలకు అగ్ని దేవాలయాల్లోకి ప్రవేశంపై నిషేధం, దావూదీ బోహ్రా సామాజిక వర్గంలో మహిళల్లో అంగవిచ్ఛిత్తి ఆచారం తదితరాలు వీటిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా మతాల్లో మహిళలకు మతపరమైన స్వేచ్ఛ, ప్రార్థన స్థలాల్లో వారి ప్రవేశంపై నిషేధం తదితరాలకు సంబంధించిన అంశాలపై కూడా ధర్మాసనం కూలంకషంగా విచారణ జరపనుంది. "ఈ అంశాలకు సంబంధించి ధర్మాసనం లోతుగా విచారణ జరిపి పూర్తి న్యాయం చేకూరుస్తుంది. ఆ మేరకు వాటిపై న్యాయపరంగా ఒక సమగ్ర విధానాన్ని రూపొందిస్తుంది"అని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ప్రార్థన స్థలాల నిర్వాహకులు తమ అభిప్రాయాలు, వాదనలతో మార్చి 14 లోపు లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని ఆదేశించింది.

## ఢిల్లీలో ఏవియేషన్ సంస్థను ప్రారంభించిన మంత్రి నారా

ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ దేశ రాజధాని ఢిల్లీలో 'చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్' అనే సంస్థను ప్రారంభించారు. సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్న ఆయన ఈ సంస్థ కార్యకలాపాలను లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగానికి ప్రపంచ స్థాయి నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించడమే లక్ష్యంగా ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో తాను అమెరికాలోని అట్లాంటాలో పర్యటించినప్పుడు ఈ ఏవియేషన్ సర్వీసెస్ సంస్థ ఏర్పాటు ఆలోచన వచ్చిందని, అది ఇప్పుడు కార్యరూపం దాల్చిందని లోకేశ్ వివరించారు. దేశ ఏవియేషన్ రంగం ఎదుగుదలకు అవసరమైన ప్రతిభావంతులను అందించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం, ఢిల్లీ విమానాశ్రయం నేపథ్యంలో యువ పైలట్ క్యాడెట్లతో నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పాల్గొన్నట్లు లోకేశ్ తెలిపారు. యువ క్యాడెట్లతో ముచ్చటించడం భారత విమానయాన రంగ భవిష్యత్తుకు అద్దం పట్టిందని, వారితో సంభాషణ అద్భుతమైన అనుభూతినిచ్చిందని ఆయన తన సంతోషాన్ని పంచుకున్నారు.



## భువనగిరి మైనార్టీ గురుకులంలో చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలని భువనగిరి ఏరియా హాస్పిటల్ వద్ద ధర్నా

ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 16( వార్త మిర్రర్ ):చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలని బోనగిరి ఏరియా హాస్పిటల్ రోడ్డు మీద ధర్నా చేశారు అఖిలపక్షం నాయకులు తదనంతరం విద్యార్థి సంఘం నాయకులకు పోలీసులకు ఘర్షణ వాతావరణం నెలకొన్నది,, ప్రభుత్వం నుంచి రెండు కోట్ల ఎక్స్గ్రేషియా, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, విద్యార్థి ఆకాష్ మృతికి కారకులైన అధికారులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు ఈ ధర్నాలో పాల్గొన్నవారు చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబ సభ్యులు, నగరికల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏవికిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహలింగం యాదవ్, చిట్యాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, అజయ్,అంజూత్, ఆగు అశోక్,బండారి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి16,( వార్త మిర్రర్ ):



సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో రాచకొండ లో హజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉర్సు ముగింపు వేడుకలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ పాల్గొనీ గాలిబ్ బాబా కి పూలు సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలకు కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ వచ్చి బాబా నీ దర్శించుకోవడం జరుగుతుందన్నారు.ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు అని అన్నారు.రాబోయే రోజుల్లో మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ కి మంత్రి పదవి రావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,సిపిఐ నాయకులు దాసరి అంజయ్య,దర్గా ముత్తవల్లి,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి కోర్ట్ లో ప్రాక్టీస్ చేస్తున్న ఖాదీర్ అడ్వకేట్ ని దారుణంగా హత్యకు నిరసనగా

### చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్ట్ బాయకాట్ మరియు ధర్నా

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

రంగారెడ్డి కోర్టు లో ప్రాక్టీస్ చేస్తున్న ఖదీర్ అడ్వకేట్ హత్యకు నిరసనగా చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాయకాట్ మరియు విధుల బహిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాల్యం వెంకటాచలం మాట్లాడుతూ వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మరి ఎక్కడ న్యాయవాదుల పైన ఎలాంటి దాడి జరిగిన నిందితులని కఠినంగా శిక్షిచాలని కోరారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు ఉడుగు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్, జెల్ల రమేష్, శ్రీశైలం, జంగయ్య తడక మోహన్,పాల పరమేష్, కాయ్యుమ్ పాషా, రవీందర్, పాల పరమేష్, భరతచంద్ర,మల్లికార్జున,శ్రీశైలం, శ్రీకాంత్, పిట్టల బిక్షంఅయ్యా, నాగరాజు అతదితరులు పాల్గొనడం జరిగింది.



## కల్వకుర్తి ప్రజల విశ్వాసానికి న్యాయం చేస్తాం

### - బీజేపీ పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్

కల్వకుర్తి ఫిబ్రవరి 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో మున్సిపాలిటి ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ కౌన్సిలర్లకు ఘన సన్మానం నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ అధ్యక్షత మున్సిపాలిటి ఎన్నికల్లో విజయం సాధించిన గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి, బోడ నరసింహ, వరికుప్పల శ్రీరాములు, ఎనుగొండ రామకృష్ణ, కేతావత్ రేణుకలను పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి గెలిపించిన కల్వకుర్తి పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు. వార్డు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.సన్మానం అనంతరం బీజేపీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యేన్నం శేఖర్ రెడ్డి, బండల రామచంద్రారెడ్డి, సూర్య కృష్ణ గౌడ్, మోహన్ రెడ్డి, నరెడ్ల శేఖర్ రెడ్డి, గుండోజు గంగాధర్, పాలకూర రవిగౌడ్, సురేందర్ గౌడ్, జూలూరు బాలస్వామి, ధన్నోజు నరేష్ చారి, నాప శివ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ గా సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ గా శ్వేతా పాండురంగారెడ్డి





శంకర్‌పల్లి: ఫిబ్రవరి 16: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ గా 15వ వార్డు నుంచి గెలిచిన సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ గా 14వ వార్డు నుంచి గెలిచిన శ్వేతా పాండురంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చేవెళ్ల ఇంచార్జ్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో 15 మంది కౌన్సిలర్ ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఒకటవ వార్డు నుండి ఎర్రోళ్ల ఆనంద్ రావు, రెండవ వార్డు నుంచి రెండోసారి గెలిచిన బిసోళ్ల సంధ్యారాణి అశోక్ కుమార్, మూడవ వార్డు నుంచి గుండ గిరిజ చంద్రశేఖర్, నాలుగవ వార్డు నుంచి మణికొండ లలితా మోహన్ రెడ్డి, ఐదవ వార్డు నుంచి బానూరు కృష్ణ, ఆరవ వార్డు నుండి ఉష కిరణ్ విజయ్ కుమార్, ఏడవ వార్డు నుంచి బండ్లగూడెం ప్రశాంత్, ఎనిమిదవ వార్డు నుంచి పీచరి అఖిల యాదవ రెడ్డి, తొమ్మిదవ వార్డు నుంచి వాకిటోళ్ళ గణేష్, పదవ వార్డు నుంచి రాజండ్ల వసంత మహేందర్ రెడ్డి, 11వ వార్డు నుంచి ఫైముదా బేగం, 12వ వార్డు నుంచి దండు రాజేశ్వర్, 13వ వార్డు నుంచి చాకలి అశోక్ లు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, పెండింగ్ పనులను వైస్ చైర్మన్, కౌన్సిలర్ల సహకారంతో పరిష్కరిస్తానని నూతన చైర్మన్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు. చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## అన్నామలై విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్న పల్లవి ఎం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 16 ..తమిళనాడులోని ప్రసిద్ధ విద్యాసంస్థ అన్నామలై విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్‌కు చెందిన పల్లవి ఎం డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ లో (పీహెచ్‌డీ) పట్టాను అందుకున్నారు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఆమె పరిశోధన పూర్తి చేసి విశిష్ట విజయాన్ని సాధించారు. Customer Intention to Buy Apparel in Shopping Malls, Telangana ( తెలంగాణ రాష్ట్రంలోని షాపింగ్ మాల్స్ లో దుస్తులు కొనుగోలు చేయాలనే వినియోగదారుల ఉద్దేశం) అనే అంశంపై ఆమె సమగ్ర పరిశోధన చేసి థీసిస్‌ను సమర్పించారు. నియమిత పరీక్షకుల మండలి ఆమె పరిశోధనను సమీక్షించి అర్హతగా గుర్తించడంతో ఏప్రిల్‌లో పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసింది. ఈ మేరకు ఆమె తమిళనాడు గవర్నర్ ఆర్ అండ్ రవి చేతుల మీదుగా పట్టాను తీసుకున్నారు.తెలంగాణలోని షాపింగ్ మాల్స్‌లో దుస్తుల కొనుగోలుపై వినియోగదారుల ఉద్దేశాలను విశ్లేషిస్తూ ఆమె చేసిన అధ్యయనం వ్యాపార రంగానికి ఉపయోగకరంగా నిలుస్తుందని విద్యావర్గాలు అభిప్రాయ పడుతు న్నాయి. పల్లవి ఎం సాధించిన ఈ విజయానికి కుటుంబ సభ్యులు, మిత్రులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.




## రాయికల్ మున్సిపల్ పై జెండా ఎగురవేసిన బీఆర్ఎస్

### చైర్మన్‌గా కటకం రవీందర్,

### వైస్ చైర్‌పర్సన్‌గా తురుగ సౌజన్య శ్రీధర్ రెడ్డి ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 16:

జగిత్యాల జిల్లా లోని రాయికల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఆధిపత్యం కొనసాగింది. మొత్తం 7 మంది కౌన్సిలర్ల మద్దతుతో మున్సిపల్ చైర్మన్‌గా కటకం రవీందర్, వైస్ చైర్‌పర్సన్‌గా తురుగ సౌజన్య శ్రీధర్ రెడ్డి ఎన్నిక య్యారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తయింది. ఎన్నిక అనంతరం నూతన చైర్మన్ కటకం రవీందర్ మాట్లాడుతూ, "రాయికల్ పురపాలిక రెండవ చైర్మ న్‌గా ఎన్నిక కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాపై విశ్వాసం ఉంచిన కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. పట్టణంలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తాను. అందరి సహకారంతో రాయికల్‌ను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు. వైస్ చైర్‌పర్సన్ తురుగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, "అధిక మెజార్టీతో గెలిపించి, మా పై అభిమానం చాటిన రాయికల్ ప్రజలకు ధన్యవాదాలు. ప్రజల విశ్వాసాన్ని నిలబెటు ్టకునేలా పని చేస్తాను. ముఖ్యంగా మహిళల సాధి కారత, స్వయం ఉపాధి




అవకాశాల పెంపు, సంక్షేమ కార్యక్ర ుమాల అమలులో చురుకుగా వ్యవహరిస్తాను" అని చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్‌పర్సన్‌లకు పుష్ప గుచ్ఛాలు అంద ుజేసి శు భాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజు ల్లో పట్టణ అభివృద్ధి



పనులు వేగవంతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. రాయికల్ పట్టణ ప్రజలు కూడా కొత్త నాయకత్వం పై ఆశాభావం వ్యక్తం చేస్తూ, మౌలిక వసతుల విస్తరణ, పారిశు ధ్య మెరుగుదల, ట్రాఫిక్ సమస్యల పరి ష్కారం వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.



## కిష్టంపేట మార్కండేయ మందిరం లో అన్న ప్రసాద వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 16

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, శ్రీ శివ భక్త మార్కండేయస్వామి, శ్రీ జ్ఞాన సరస్వతి మాత దేవాలయం లో మహా శివరాత్రి వేడుకలు రెండవ రోజున అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా పద్మశాలి సేవా సంఘం వారు దాతల సహకారం తో అన్న ప్రసాదం వితరణ చేశారు. వందలాదిమంది భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ లో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి సేవా సంఘం కార్యవర్గం, సభ్యులు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## దేవాలయంలో పండ్ల పంపిణీ కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 16 : స్థానిక దేవాలయాల్లో సేవా కార్యక్రమంలో భాగంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గుండెల్లి మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జింకల మల్లేశ్ ముఖ్య అతిథిగా హాజరై, ఫలాలను స్పాన్సర్ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పి. వేణుగోపాల్ రెడ్డి, బి. సాయి, అరుణ్, రాకేష్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు, స్థానికులకు ఫలాలను పంపిణీ చేశారు. సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## రంగారెడ్డి కోర్ట్ లో ప్రాక్టీస్ చేస్తున్న ఖాదీర్ అడ్వకేట్ ని దారుణంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### హైకోర్టు న్యాయవాది సందుపట్ల రామ్ సాగర్ డిమాండ్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

రంగారెడ్డి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ఖాదర్ అడ్వకేట్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వార్త మిర్రర్ పత్రిక ప్రతినిధితో సందుపట్ల రామ్ సాగర్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఎక్కడ న్యాయవాదుల పైన ఎలాంటి దాడి జరిగిన నిందితులని కఠినంగా శిక్షిచాలని కోరారు



## రాయికల్ గుడికోట ఆలయం లో ఘనంగా రథోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 16 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో ని గుడికోట ఆలయం లో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆఖరి ఘట్టమైన శివపార్వతుల రథోత్సవం కనుల పండుగ సాగింది. ఆదివారం ఆలయ కమిటీ, ప్రధాన అర్చకులు మంగోలి సతీష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు మునుగోటి రమేష్ శర్మ శివపార్వతుల కళ్యాణం, అభిషేకం, స్వామివారికి బిల్వార్చన తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రోజున స్వామి వారి దర్శనం, రథోత్సవం డప్పు చప్పుల్లు, మంగళ వాయిధ్యాలు మధ్యన కన్నుల పండుగ సాగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మంతెన మహేందర్, కోశాధికారి సాంబారు శ్రీనివాస్ లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జై..జపాండి




ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.



# అచ్చం అమ్మ చేయిలా..

అమ్మ అరచేయి పొట్ట మీద జోకొడుతుంటేనే బుజ్జి పాప నిద్రపోయేది. ఆ చేయి పక్కకు జరిగిందో నిద్రలేచే పిల్లలు ఎందరో. కానీ ఎంత సేపని చేయి తీయకుండా కూర్చోగలం. అలాంటి సందర్భాల్లో చక్కగా ఉపయోగపడేలా 'బేబీ స్లీప్ సూతింగ్ పామ్ పిల్లోస్' దొరుకుతున్నాయి. ఇవి అచ్చంగా నూలుతో చేసినవి. మనుషుల చేతిని పోలి ఉంటాయి. అంతేకాదు, మీద చేయి వేసినట్టే అనిపించేందుకు కాస్త బరువు జోడించి రూపొందిస్తున్నారు. అందువల్ల ఈ 'చేయి దిండు'ను పాపాయి మీద ఉంచితే తన మీద ఎవరో చేయి వేసుకుని పడుకున్న అనుభూతిని పొందుతారు. హాయిగా నిద్రపోతారు. జాకీ అనే మరో సంస్థ కూడా జాకీ హగ్ పేరిట ఈ తరహాలో పిల్లలను చుట్టేసేలా.. చేతులను పోలిన దిండ్లను తయారు చేస్తున్నది. ఇవి కూడా బిడ్డలను నిద్రపుచ్చడానికి పనికొస్తాయి. వీటితో ఇటు అమ్మ ఎంచక్కా పనిచేసుకోవచ్చు, పాపాయి హాయిగా బజ్జోవచ్చు. ఐడియా అదిరింది కదూ!



# వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా.

వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా. ఇటీవల, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణులు రజతాన్ని ఆకాశానికి ఎత్తేశారు. గాలిలోని ఆక్సిజన్, సల్ఫర్ కణాల ప్రభావంతో వెండి రంగు మారుతుంది. కాబట్టి, గాలి చొరబడని సంచిలో వెండి వస్తువులను భద్రపరచాలి. ఒక్కో వస్తువును ఒక్కో కాగితంలో చుడితే.. వెండి పాత్రల మీద గీతలు పడకుండా కాపాడుకోవచ్చు. వెండిని భద్రపరిచే పాత్రలో ఓ బొగ్గు ముక్క లేదా సిలికా జెల్ ప్యాక్ కనుక వేస్తే.. అవి గాలిలోని తేమను శోషించుకుంటాయి. వెండి కళాత్మక వస్తువులకు వెల్వెట్ లేదా మైక్రోఫైబర్ ప్యాకింగ్ ఉత్తమం. రజతం అత్యుత్తమ పెట్టుబడి మార్గం కూడా. ద్రవ్యోల్బణాన్ని నిలువరించే శక్తి దీనికి ఉంది. ఆభరణాల మార్కెట్‌లో బంగారానికి ఉన్నంత ఆదరణ వెండికీ ఉంది. నిజానికి ట్రెండీ నగల తయారీ వెండితోనే సాధ్యం.

# గోడలపై.. ఘోరారణ్యం!

బాల్కనీలో తోటలనూ, కుండీల్లో మొక్కలనూ పెంచడం కాదు.. గోడల మీద ఏకంగా అడవుల్ని సృష్టించండి. అతిథులను ఆశ్చర్యానికి గురిచేయండి. ఇదీ ఓ కళే. ఓ చిన్న ఫ్రేమ్‌తో సరిపెడతారా, మొత్తం గోడకు విస్తరిస్తారా అన్నది మీ ఇష్టం. 'మోస్ వాల్ ఆర్ట్' ఇప్పుడు ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్. కార్పొరేట్ ఆఫీసుల ముస్తాబులోనూ భాగం అవుతున్నది. మొక్కలు, ఎండు కొమ్మలు, చిన్నచిన్న రాళ్లు, ఎండిన వేళ్లు, 0పూలు.. ఇవే ముడిసరుకు. అంత ఓపిక లేనివారికి ఆన్‌లైన్‌లో రెడీమేడ్‌గానూ దొరుకుతున్నాయి. వీటివల్ల ఇంటికి కొత్త అందం వస్తుంది. ఆహ్లాదంగానూ అనిపిస్తుంది.



